## సీఎం సహాయనిధికి రూ.50వేల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేసిన ఐలా సంస్థ



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ విశాఖపట్నం, సెప్టెంబర్ 20 :** ముఖ్యమంత్రి సహాయ నిధికి కంచరపాలెంలోని ఐలా సంస్థ చైర్మన్ జగపతి రాజు రూ.50వేల చెక్కును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ కు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అందజేశారు. రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదల నేపథ్యంలో బాధితుల సహాయర్థం రూ.25 వేల చెక్కును, మరో రూ.25 వేల విలువ గల రొట్టెలు, బిస్కెట్లని జిల్లా యంత్రాంగానికి ఇదివరకు అందజేశామన్నారు. దీంతో ఒక లక్ష రూపాయలు తమ సంస్థ నుంచి అందించామని ఐలా చైర్మన్ కలెక్టర్ కు వెల్లడించారు. వరదల సమయంలో వాసివ ఇండస్ట్రీయల్ అసోసియేషన్, పివా, ఐలా సంస్థల తరపున రూ.15.50 లక్షల విలువ గల ఆహారాన్ని బాధితులకు అందజేసినట్లు కలెక్టరుకు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఐలా, పివా, వాసివ సంస్థలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా







# హామీలన్నీ నెరవేరుస్తాం..

వంద రోజుల్లో రాష్ట్రానికి స్వేచ్ఛ, స్వాతంత్రం వచ్చాయి

జిల్లాకు ఎయిర్ పోర్ట్ తీసుకొస్తాం

సీఎం పక్కన బాబాయ్.. పీఎం పక్కన నేను

"ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, సెప్టెంబర్ 20 :**
కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన నేపథ్యంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం లోని కవిటి మండలం రాజపురం గ్రామంలో " ఇది మంచి ప్రభుత్వం"' కార్యక్రమాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు బెందాళం అశోక్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఏవైతే హామీలను ఇచ్చామో.. వాటన్నింటినీ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఏమి సాధించారని కొందరు విమర్శిస్తున్నారు. ఈ వంద రోజుల్లో రాష్ట్రంలో ప్రజలకు, అధికారులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని వారి విమర్శలను తిప్పి కొట్టారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా అవకాశం లభించడం వల్ల జిల్లాలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన ఉన్నట్టు వెల్లడించారు. ఈ మేరకు బాబాయ్ అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాలలో భూమిని గుర్తించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తామన్నారు. పోర్టు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని, తద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా విజయనగరం, శ్రీకాకుళం జిల్లా నిరుద్యోగులకు అవకాశాలను కల్పిస్తామని చెప్పారు.

యువ నాయకత్వం... అధికారం కలిస్తే అభివృద్ధి

గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైంది

14 లక్షల కోట్ల అప్పులో అభివృద్ధి లేదు

ప్రభుత్వ కార్యాలయాలను తనఖా పెట్టారు

దీపావళి నుంచి ఫ్రీ గ్యాస్ అందిస్తాం

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

జిల్లాలో యువ నాయకులు, యువ అధికారులు ఉన్నారని ఉన్నారని, రాజకీయ, అధికార యంత్రాంగం కలిస్తే అభివృద్ధి కనిపిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి వందరోజుల పూర్తయిన సందర్భంగా కార్యక్రమం ఎక్కడ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి మాటకు జవాబుగా రాష్ట్రానికి, జిల్లాకు ఈశాన్యంగా ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గంలో చేపడదామని ముఖ్యమంత్రి రాజపురం గ్రామాన్ని ఎంచుకున్నారు. వాతావరణం అనుకూలించక పోవడంతో ఆయన రాలేకపోయారు. గత ముఖ్యమంత్రి 14లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి నాలుగు లక్షల కోట్లు లబ్ధిదారులకు ఇచ్చి 10 లక్షల కోట్లను వెనకేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలను చివరికి రాష్ట్ర సచివాలయం సహా అన్నీ తనఖా పెట్టారన్నారు. కేవలం బటన్ నొక్కడంతోనే రాష్ట్రాన్ని వెంటిలేటర్ పైకి తీసుకుపోయారని అన్నారు. ఏ శాఖ పైన సమీక్ష చేస్తున్నా అప్పులే కనిపిస్తున్నాయని, అయినా భయపడే ప్రసక్తి లేదని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. వంద రోజుల్లో పెంచిన పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించామని గుర్తు చేశారు. రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకం కల్పిస్తామని తెలిపారు. వంశధార, బహుద నదులను అనుసంధానం చేసి ప్రాంతానికి సాగునీరు కల్పిస్తామని చెప్పారు. మైనర్ ఇరిగేషన్, జల్ జీవన్ మిషన్ మీద శాఖా పరమైన సమీక్షను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కొబ్బరి పార్క్ ఏర్పాటుకు ప్రయత్నాలు మొదలయ్యాయని వెల్లడించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ చేపడతామని మహిళలకు చెప్పారు. నాలుగు రోజులు ఆలస్యమైనా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

**కోకోనట్ పార్క్ ఏర్పాటు చేస్తాం**

**15వ ఆర్థిక సంఘ నిధులు ఇచ్చాం..**

నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పాలనకు సంబంధించి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు ఎమ్మెల్యేలు అశోక్ బాబు, శిరీష లతో కలిసి బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులను ఇస్తున్నామని చెప్పారు. ఉద్దానం ప్రాంతంలో ఎక్కడ చూసినా కొబ్బరి జీడి మామిడి కనిపిస్తున్నాయని, ఈ ప్రాంతం అభివృద్ధికి కోకోనట్ పార్క్ తో పాటు అనుబంధ పరిశ్రమలను తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని రాజపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో తెలిపారు. ఈ 100 రోజులో పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

**కూల్చివేతతో గత ప్రభుత్వం పాలన చేసింది..**

సంక్షేమంతో ఈ ప్రభుత్వం పాలన చేపట్టింది

– పలాస శాసనసభ్యులు గౌతు శిరీష

100 రోజుల ప్రభుత్వ పాలనలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ గత ప్రభుత్వం విధ్వంసంతో పాలను మొదలుపెడితే, ఈ ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెంచిన పింఛన్ డబ్బులను అందించి సంక్షేమ పాలనను చేపట్టిందన్నారు. మహిళామణులకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి అమలు చేస్తారని తెలిపారు.

**కొబ్బరిని బతికించండి**

– మైనర్ ఇరిగేషన్ చేపట్టాలి

– మున్సిపాలిటీ తాగునీరు సమస్య పరిష్కరించాలి

కొబ్బరి ఉద్దానం రైతుల బతుకు అని, తమ బతుకును బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు అశోక్ బాబు ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా బెంతు ఒరియా సామాజిక వర్గం నేటివిటీ కోసం పడుతున్న ఇబ్బందులు పరిష్కారం కోసం ప్రతిపాదన చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం మేజర్ సాగునీటి ప్రాజెక్టు పూర్తయ్యేసరికి చాలా టైం పడుతుందని, ఇంతలోగా మైనర్ ఇరిగేషన్ను పూర్తి చేయాలని కోరారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి ముందు ఈ ప్రతిపాదనలు ఉంచాలని భావించామని, ఇప్పుడు ఇద్దరు మంత్రులు రావడంతో తమ నియోజకవర్గ ప్రధాన కోరికను వారి ముందు ఉంచుతున్నామని అన్నారు. వంద రోజుల పాలనలో తమ ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో పలాస ఆర్డిఓ భరత్ నాయక్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం అందించాలి





- తాత్కాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- డిఐఈపిసి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ విశాఖపట్నం, సెప్టెంబర్ 20 :** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం అందించాలని, తాత్కాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డి.ఐ.ఈ.పి.సి. ( డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ ) సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ విండో విధానంలో సులభతర రీతిలో అనుమతులు జారీచేయాలని, సమస్యలేమైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరించాలని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన పలు వివిధ అంశాలపై స్పందిస్తూ కలెక్టర్ పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఆటో నగర్ పారిశ్రామిక వాడలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పైప్ లైన్లకు మరామ్మతులు త్వరితగతిన చేపట్టాలని జీవిఎంసి అధికారులను ఆదేశించారు. ఆర్.వో.బి.నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పీఎం ఈజీపీలో భాగంగా ఎంఎస్ఎంఈ పథకం కింద దరఖాస్తులకు పరిశీలించి ఆమోదం తెలపాలని అన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక వాడల్లో భద్రతాపరమైన ఏర్పాట్లపై ఎప్పటికపుడు ఆడిట్ చేయాలని, అలాగే మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు.

ముందుగా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి అజెండా అంశాలను కలెక్టర్ కు వివరించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి తెలిపారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, ఏడీ రమామణి, ఎల్డిఎం ఎం.శ్రీనివాస్, డిఆర్డిఏ పీడీ ఎం.ఎస్.శోభారాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ కె.కాంతిమతి, ఇతర సంబంధిత అధికారులు, పలువురు ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

## విజయాదిత్య పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్శ్రీకాకుళం, సెప్టెంబర్ 20 :** విజయాదిత్య పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం కవిటి మండలం రాజపురంలో నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతరం శ్రీకాకుళం హైవే లో ఉన్న విజయాదిత్య పార్క్ ను సందర్శించారు. పార్క్ మొత్తం పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు.

ఆర్ఎఫ్ పి పనులు పూర్తి చేయాలని జిల్లా పర్యాటక అధికారికి ఆదేశించారు.

రెండు రోజుల్లో గ్రీన్ కార్పొరేషన్ పార్కు ను పూర్తిగా శుభ్రపరచాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు పాల్గొన్నారు.

## సమైక్యత అవగాహన ర్యాలీని.. ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** స్వచ్ఛత హి సేవా స్ఫూర్తితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. స్వచ్ఛత హి సేవ -2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలం రేబాక గ్రామంలో శుక్రవారం ఉదయం వివిధ విభాగాల ఆధ్వర్యంలో సమైక్యత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలో డి ఎల్ డి ఓ మంజులవాణి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి పీవీజీ రాజు పేరు పెట్టాలి...లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు ఆకుల



**విజయనగరం పెన్ పవర్ సెప్టెంబర్ 19:** మన విజయనగరం జిల్లా భోగాపురంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వర్గీయ పీవీజీ రాజు పేరు పెడితే బాగుంటుందని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు తెలిపారు. శుక్రవారం ఆకుల పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మొన్న జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో కూటమి ప్రభుత్వం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరును ఖరారు చేస్తూ తీర్మానం చేసారు అని, అయితే రాష్ట్రంలో ఇప్పటికే ఆయన పేరు మీద ఒక జిల్లా ఉంది అని, మరలా అదే పేరు పెట్టడం వలన ప్రయోజనం లేదు అని, మన జిల్లాకు ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చేలా ఎన్నో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి విద్యల నగరం అని చెప్పుకునేట్టుగా చేసి రాజకీయంగా కూడా ఉన్నత పదవులు అలంకరించి అందరి చేత మన్ననలు అందుకున్న విజయనగర వాస్తవ్యులు, పూసపాటి వంశీయులు అయిన స్వర్గీయ పీవీజీ రాజు పేరు పెడితే ఆయనని మనం అందరం గౌరవించినట్టుగా ఉంటుందని లోక్ సత్తా పార్టీ తరపున మా అభిప్రాయం అని, ముఖ్యమంత్రితో మాట్లాడి ఆయన పేరును విమానాశ్రయానికి పెట్టేట్టుగా మన జిల్లాలో ఉన్న శాసన సభ్యులు, మంత్రులు తమ వంతు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని,

మన జిల్లాలో రాజకీయంగా పార్టీలకు అతీతంగా ప్రజల చేత మన్ననలు అందుకున్న చాలా మంది నాయకులు ఉన్నారు. వారిలో కొమ్మూరు అప్పడు దొర, లగుడు సింహాద్రి, పతివాడ నారాయణ స్వామి నాయుడు, కోడి రామ్మూర్తి, గురజాడ అప్పారావు తదితరులు మన జిల్లాకు సంబందించిన వారి పేరు పెడితే మన జిల్లా వ్యక్తులను గౌరవించి సముచిత స్థానం ఇచ్చినట్టు ఉంటుంది కదా అని, ప్రభుత్వం ఆ దిశగా కూడా ఆలోచన చెయ్యాలి. ఏ ప్రభుత్వం అయినా రాజకీయ ప్రయోజనాలు కాకుండా ప్రజా ప్రయోజనాల గురించి ఆలోచించాలి. తాటిపూడి జలాశయానికి గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరు పెడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన పేరును తొలగించింది అని, ఇది సరైన నిర్ణయం కాదు. ఒక మంచి వ్యక్తి ఏ రాజకీయ పార్టీలో ఉన్న ఆయన మరణించిన అనంతరం అలాంటి వ్యక్తులను గౌరవించడం వలన మన భావి తరాల వారికి దిశా నిర్దేశనం చేసిన వారం అవుతాం. కాబట్టి ఇప్పటికైనా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అందరూ ఆలోచించి భోగాపురం విమానాశ్రయానికి పీవీజీ రాజు పేరు ఎలాగయినా పెట్టాలని లోక్ సత్తా పార్టీ తరపున అలాగే జిల్లా ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాను అని, ఈ సమావేశంలో ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి సురేష్ పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడాలి

- వైసీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ డిమాండ్



**కురుపాం: పెన్ పవర్ సెప్టెంబర్ 20** :అవినీతి, అక్రమాలకు కేరాఫ్ గత 5 ఏళ్ల వైసీపీ పాలన అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ విమర్శించారు. తిరుమల లడ్డూ కల్తీ సహా అన్ని అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. తిరుమలలో కల్తీ నెయ్యి వినియోగంపై స్పందించిన ఆయన.. శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. తిరుపతి లడ్డూకి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందన్నారు. అలాగే ఏటా కోట్లాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని గుర్తు చేశారు. అయితే కోట్లాది భక్తులు తినే ఆహారం, లడ్డూని కల్తీ చేయడం దైవాన్ని కూడా నిందించడమేనని విమర్శించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, దేశ ఔన్నత్యాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం.....







**కురుపాం పెన్ పవర్ సెప్టెంబర్ 20:**యస్ సొసైటీ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం ఛైర్మెన్ గోవింద్ హరి వారి ఆధ్వర్యంలో కురుపాంమండలంమూలిగూడ జంక్షన్ ఆవరణలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో మొత్తం 120 మందికి కంటి తనిఖీలు నిర్వహించగా ఇందులో 46 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకుని వెళ్ళటం జరిగింది వీరికి శస్త్ర చికిత్స పూర్తి చేసి తగిన మందులు కళ్లద్దాలు ఉచితంగా ఇచ్చి మూడు రోజుల తర్వాత తిరిగి స్వస్థలాలకు తెచ్చి దిగబెట్టటం జరుగుతుందని పుష్ప గిరి CSR మేనేజర్ రమాదేవి అన్నారు , తరువాత కూడా ఫాలో అప్. ట్రీట్మెంట్ కూడా నిర్వహిస్తామని అన్నారు ఇక్కడ కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన యస్ సొసైటీ వారికి స్థానిక బీయాల వలస పంచాయితీ సర్పంచ్ పువ్వుల అజ్జరీ, మాజీ సర్పంచ్ పట్టి మరియు స్థానిక యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోవు రోజులలో మారుమూల గిరిజన గ్రామాల్లో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు వెంకటేష్, లిఖిత , బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ భీమ శంకర్, కో ఆర్డినేటర్ సత్య నారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి,

- తోట జీవన్
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**కురుపాం పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 20**
గత ఐదు సంవత్సరాలనుండి విధులు నిర్వహించిన వాలంటీర్లకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ డిమాండ్ చేసారు
వంద రోజులుగా వాలంటీర్లను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం. పార్వతీపురం తహసీల్దార్ ఆఫీస్ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య , మరియు సింహచలం, వెంకట్, రామారావు వాలంటీర్ లతో కలిసి మీడియా తో మాట్లాడుతూ
26 నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత%శీ%గా నిర్వహిస్తున్న నిరసనలలో పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న వాలంటీర్లందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు
వచ్చే క్యాబినెట్ మీటింగ్ లో వాలంటీర్లకు న్యాయం చేసేవిధముగా ఆందోళనలో పాల్గొనాలని ఆయన అన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రెండు లక్షల అరవై వేల మంది వాలంటీర్లకు న్యాయం చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గా కూటమి ప్రభుత్వం వాలంటీర్లను మోసం చేస్తుందని, లక్షలాదిమంది వాలంటీర్లు వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని తక్షణమే వలంటిర్ల కు న్యాయం చేయలని, వచ్చే క్యాబినెట్ సమావేశంలోపు వాలంటీర్లకు న్యాయం చేయకుంటే సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆంధ్రప్రదేశ్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేషన్ పిలిపునిచ్చిందన్నారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో వాలంటీర్ల సమస్యపై నిర్ణయం తీసుకోకుండా స్కిల్ సెన్సెక్స్ పేరుతో కాలయాపన చేస్తూ విధుల్లో కొనసాగుతున్నటువంటి వాలంటీర్ల పరిస్థితి నా గమ్య గోచరంగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు లక్షల అరవై వేల మంది వాలంటీర్లకు త్వరితగతిన న్యాయం చేస్తూ విధివిధానాలు ప్రకటించాలని ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం పదివేల గౌరవ వేతనంతో పాటుగా ఎన్నికల్లో రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా రాజీనామా చేసినటువంటి వాలంటీర్లను కూడా కనికరించి విధుల్లోకి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ల సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు గాంధేయ మార్గంలో శాంతియుతంగా వినూత్న రీతిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రానున్నటువంటి క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం వాలంటీర్ల పై నిర్ణయం తీసుకొని పక్షంలో సీఎం క్యాంపు కార్యాలయానికి వాలంటీర్ లు తమ సమస్యలను తెలియజేసేందుకు తరలిరావాలని ప్రకటనలో తెలిపారు

## శివాలయంలో యాగశాల నిర్మాణానికి శ్రీకారం.



- ముందుకు వచ్చిన గండి లోకేష్ దంపతులు.



**పరవాడ(పెన్ పవర్) సెప్టెంబరు 20:**మండల కేంద్రం పరవాడ శివాలయ ప్రాంగణంలో యాగశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.పరవాడకు చెందిన ప్రముఖ ఎరువుల వ్యాపారి,శ్రీ లక్ష్మి సాయి ఏజెన్సీస్ అధినేత గండి లోకేష్ దేవి దంపతులు ఆర్థికసాయంతో శుక్రవారం యాగశాల నిర్మాణానికి అంకురార్పన జరిగింది.స్థానిక సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ముఖ్య అతిథిగా యాగశాల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా యాగశాల నిర్మాణానికి ఆర్థిక సాయంతో ముందుకు వచ్చిన లోకేష్ దేవి దంపతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సాక్షాత్తు ఆ పరమశివుని సంకల్పంతోనే యాగశాల నిర్మాణం వంటి ఆధ్యాత్మిక దైవ కార్యాన్ని చేయగలుగుతున్నామని లోకేష్ దంపతులు ఆనందాన్ని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపుతో పాటు పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు ఉన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు సమష్టి కృషి అవసరం





- స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ వర్క్ షాప్ లో అభిప్రాయపడ్డ యునిసెఫ్ ప్రతినిధులు, అధికారులు
- భాగస్వామ్యమైన ఆర్జేడీ చిన్నయి దేవి, వివిధ జిల్లాల పీడీలు, సీడీపీవోలు, నోడల్ అధికారులు

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ ,విశాఖపట్టణం, సెప్టెంబర్ 20:**
బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు సమష్టి కృషి అవసరమని కేవలం ఒక్క అధికారులు మాత్రమే చర్యలు చేపడితే సరిపోదని.. తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని యునిసెఫ్ ప్రతినిధులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నత స్థాయి అధికారులు అభిప్రాయపడ్డారు. దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రంలోనే బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. ఈ పరిణామం చాలా విచారకరమని పేర్కొన్నారు. అందరిలో స్ఫూర్తి నింపడం ద్వారా.. అందరి భాగస్వామ్యంతో ఈ పరిస్థితిని మార్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉవాచించారు. కిశోర వికాసం అనే అంశంపై శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రాంతీయ స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు యునిసెఫ్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మురళీ కృష్ణ, యునిసెఫ్ ప్రతినిధులు కాశీనాథ్, మేరీ జోనెస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి. చిన్నయిదేవి పాల్గొని వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పాలసీ విధానాలపై, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు.
కౌమార దశలోకి వచ్చే బాలికలతో ప్రత్యేకంగా మాట్లాడాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలపై, వివాహ జీవితంపై పూర్తిగా అవగాహన కల్పించాలని సూచించారు. వారి చదువుకు ఇటు తల్లిదండ్రులు, అటు అధికారులు అధికా ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి బంగారు భవిష్యత్తు అందించేందు అందరూ సమష్టి కృషి చేయాలని హితవు పలికారు. 15 - 18 ఏళ్ల వయసు లోపు ఉన్న పిల్లలు మన రాష్ట్రంలో 10 శాతం వరకు ఉన్నారని, వారిలో 5 శాతం ఉన్న బాలికలు చదువుకు దూరం అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. చదువు మధ్యలోనే విడిచిపెడుతున్న బాలికలు బాల్య వివాహాలను చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వాటి వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, బరువు తక్కువ, అంగవైకల్యం కలిగిన పిల్లలు పుడుతున్నారని గుర్తు చేశారు. ఇదంతా మారాలంటే మహిళలు ధైర్యంగా నిర్వహణ రంగాల్లోకి అడుగు పెట్టాలని, ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేసే స్థాయికి చేరుకోవాలని హితవు పలికారు. చదువుకు, ఆర్థిక అభ్యున్నతికి, సాధికారతకు, స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చి ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లి ఇప్పుడున్న పరిస్థితులను మార్చాలన్నారు. ఈ క్రమంలో బాల్య వివాహాలు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, ఫోన్ ప్రభావం, సహజీవన విధానం, టీనేజీ ప్రెగ్నెన్సీ, అనుబంధాలు ఆప్యాయతలు, మారుతున్న పరిస్థితులు, మానసిక స్థితిగతులు, స్కూల్స్ డ్రాపౌట్ రేటు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అందరి నుంచీ సలహాలు, సూచనలు స్వీకరించారు.
స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ రీజనల్ వర్క్ షాప్ లో వివిధ జిల్లా నుంచి ఐసీడీఎస్ పీడీలు, సీడీపీవోలు, ఏసీడీపీవోలు, నోడల్ అధికారులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.






## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు అధికారులు

- వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమపై వివరణ





**కురుపాం పెన్ పవర్ సెప్టెంబర్ 20:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కురుపాం నియోజకవర్గ కేంద్రం లో స్థానిక మంతిని వలస వీది లో మండల డివిజనల్ అధికారి ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కలిసెట్టి వెంకట కొండయ్య సమక్షం లో ఇంటింటికి వెళ్లి వంద రోజులు ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయాలి

డైరెక్టర్ ఆచార్య బాలాజీ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ,శ్రీకాకుళం/ ఎచ్చెర్ల, సెప్టెంబర్ 20:**
విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయాలని డైరెక్టర్ ఆచార్య బాలాజీ అన్నారు.
జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఆద్వర్యంలో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే దిశగా డ్రాయింగ్ పోటీలు
రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొనే ఎన్.ఎస్.ఎస్ వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు ఎన్.ఎస్. ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.సింహాచలం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిలో నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను వెలికి తీసి, వారు మానసికంగా దృఢంగా ఉండే విధంగా ఇలాంటి పోటీలు ఎంతగానో సహాయ పడుతాయని డైరెక్టర్ ఆచార్య బాలాజీ, పరిపాలనఅధికారి ముని రామకృష్ణ,డీన్ మోహన్ కృష్ణ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో సెప్టెంబర్ 17నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛతా హిసేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ సామాజిక బాధ్యత బరువు అనుకోకుండా వాలంటీర్లు ముందుకు వచ్చి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. పిల్లలు చదువుతో పాటు విద్యార్థి దశలోనే సేవా భావం అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ సృజనాత్మకతకు సంబంధించిన అంశాల పట్ల వాలంటీర్లలో ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగానే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా.జి.ఈశ్వర రావు, డా.బి. శ్రీధర్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది



●ఎమ్మెల్యే గొండు శంకర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, సెప్టెంబర్ 20:** ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు.
శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎ.పి.హెచ్.బి కాలనీ కార్గిల్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం! ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజల చేత అనిపించుకుంటోంది. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.
మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను కూటమి ప్రభుత్వం ఆదుకుందన్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘం సేవలు స్ఫూర్తి దాయకం

- వ్యవసాయ శాఖా మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అభినందన
- విజయవాడ వరద బాధితులకు రూ.38 లక్షలు సాయం అందించిన 1998 డీఎస్సీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ,శ్రీకాకుళం,సెప్టెంబర్ 20:** ఉపాధ్యాయ సంఘం సేవలు స్ఫూర్తి దాయకం అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు.
ఇచ్ఛాపురం నియోజక వర్గం రాజా పురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు 1998 డీఎస్సీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సభ్యులు కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.38 లక్షల, 11వేల 500 వందల రూపాయల ఒకరోజు వేతనాన్ని సేకరించిన విరాళాన్ని ప్రకటించారు. అందుకు సంబంచిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సహాయాన్ని అందజేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కామేశ్వర రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని "మీకోసం"లో అభ్యర్థన

సర్పంచ్ కృష్ణవంశీ,వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీలో గల వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్ప గడ్డ ఆనంద్ పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం(ప్రజా ఫిర్యాదుల వేదిక)కార్యక్రమంలో దరఖాస్తు చేశారు.పంచాయతీలో గల పిల్లి గొంది గ్రామంలో పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని,పిల్లి గొంది గ్రామంలో పివిటిజి తెగకు చెందిన సుమారు 53 కుటుంబాలు జీవిస్తున్నాయని,సుమారు 33 మంది పిల్లలు గ్రామంలో ఉన్నారని నేటికీ గ్రామంలో పాఠశాల, అంగన్వాడి కేంద్రం లేదని కావున పిల్లి గొంది గ్రామానికి పాఠశాల, అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. అలాగే పంచాయతీలో గల వివిధ గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ ఆనంద్ తోపాటు వార్డు సభ్యులు గుంట త్రినాథ్ పాల్గొన్నారు.

## సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబు సారాధ్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పనులను వివరిస్తూ చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు సారాధ్యంలో దేవరపల్లి రామగడ్డ గ్రామాలలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జిబాబు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లోనే సర్పంచులకు నిధులు,అలాగే సర్పంచులకు గౌరవాన్ని విలువను పెంచిందని, ప్రతి సర్పంచ్ తమ పంచాయతీ పరిధిలో గల గ్రామాలకు వెళ్లి గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యను పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వం 100 రోజుల్లోనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, ఈ విషయంలో సర్పంచులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను అభినందిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఈ వంద రోజుల్లో చేసినటువంటి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు తో పాటు ఏపీవో అప్పలరాజు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ జాను ఇతర సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు మొట్టడం రామకృష్ణ,లకే రామారావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల్లో జరిగిన మంచిని ప్రజలకు తెలియ జేయడమే కార్యక్రమ లక్ష్యం



● జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖ దక్షిణం పెన్ పవర్,విశాఖపట్నం, సెప్టెంబర్ 20 :** రాష్ట్ర ప్రభుత్వం ఈ 100 రోజుల్లో చేసిన మంచిని, చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక 27వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం విశాఖ దక్షిణ శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెహ్రూ బజారు వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజావేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీంతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబానికి 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ ద్వారా జిల్లాలో 16వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఈ కార్యక్రమం ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజుల పాటు అక్కడే ఉండి తీసుకున్న చర్యలు గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమమని, అలాగే జిల్లాలోని 607 గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల సమన్వయం తో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, విజన్ గురించి ప్రజలందరికీ తెలిసేలా వివరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కరును, కరపత్రాన్ని విడుదల చేశారు.

విశాఖ దక్షిణ శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చూసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా నడుస్తున్న ప్రభుత్వం ఇదని కొనియాడారు. మెగా డిఎస్సీ ద్వారా జిల్లాలో 16,437 పోస్టులను విడుదల చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీనే జీతభత్యాలు చెల్లిస్తున్న ప్రభుత్వం ఇదని అన్నారు. అలాగే ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు చేసి రాష్ట్ర ప్రజల్లో మనోధైర్యాన్ని నింపిన వ్యక్తి మన ముఖ్యమంత్రి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రజలకు అనుగుణంగా ఎన్నో మంచి సంక్షేమ కార్యక్రమాలను చేసుకుంటూ, అద్భుతమైన పరిపాలనకు నాంధి పలికారని కితాబిచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ మాటను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం, ఈ 100 రోజుల్లో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ సెక్రటరీ డి.కీర్తి, సీతంరాజు. సుధాకర్, స్థానిక కార్పొరేటర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డిటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

- జీవో నెంబర్ 117 ను రద్దుచేసి జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలి
- అనకాపల్లి డిటిఎఫ్ జిల్లా నాయకులు ఎం దేముడు, బి మునిస్వామి



**చింతపల్లి సెప్టెంబర్ 20 పెన్ పవర్ :**-డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ చింతపల్లి మండల సర్వసభ్య సమావేశం అల్లూరి జిల్లా పాడేరు జోనల్ కమిటీ కన్వీనర్ జర్ర సింహచలం అధ్యక్షతన శుక్రవారం నాడు చింతపల్లి గిరిజన ఉద్యోగ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా నాయకులు యం దేముడు, బి మునిశ్వామిలు హాజరయ్యారు. సమావేశంలో భాగంగా విద్యారంగ, ఉపాధ్యాయ ఉద్యోగ అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీఓ నెంబర్ 117 ను రద్దుచేయాలని, ఏజెన్సీలో జిఓ నెంబర్ 3ని పునారుద్ది%శీ%చాలని డిమాండు చేశారు. అనంతరం చింతపల్లి మండల నూతన కమిటీ ఎన్నికను నిర్వహించగా మండల గౌరవ అధ్యకులుగా యం నారాయణ పడాల్, మండల అధ్యక్షులుగా సాగిన కోటిబాబు, ప్రధాన కార్యదర్శిగా యం ప్రకాశ రావు, ఉపాధ్యాక్షులు డి రాజేశ్వరి, కార్యదర్శిగా కె మనోహర్, జిల్లా కౌన్సిలరుగా జర్రా సింహాచలం, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎస్ ఈశ్వరి, ఆనంద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జి కె వీధి డి.టి.ఎఫ్ నాయకులు వీరయ్య దొర, లక్ష్మణ్, రామరాజు, వీరబాబు, రవి, పరమేశ్వరరావు తదితర ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో " ఇది మంచి ప్రభుత్వం"

వంద రోజుల్లో అమలు చేసిన పనులపై ప్రచారం



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 20:**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని, ఈ 100 రోజుల్లోనే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, పలువురు టిడిపి నేతలు, ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... పెన్షన్ పెంపు, ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, డీఎస్సీ ప్రకటన, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల నిర్వహణ వంటి ప్రభుత్వం చేస్తున్న పనులు వివరించారు. సచివాలయ సిబ్బంది ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి అంటించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు, డి ఎ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాగ సుధా , ఏఎన్ఎం రాజేశ్వరితో పాటు మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, సర్పంచులు పీట సింహాచలం, జనుమూరి వెంకటలక్ష్మి, కొర్రు రామమూర్తి కురుజు శ్రీనుబాబు, కె.భాస్కరరావు, పోటుకూరి సన్యాసిరావు, శ్రీను, కొర్రు పుల్లయ్య, జనసేన నేత గూడెం లక్ష్మణ్, బిజెపి నేత మురుకుర్తి అప్పలరాజు, మర్రిపాలెం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మాడెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీలో మాడెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ కళ్యాణ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ పాంప్లెట్లు పంపిణీ చేస్తూ వివరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరించే స్టిక్కర్లను ఇంటింటికి వెళ్లి అంటించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కళ్యాణ్ కృష్ణ తో పాటు వెల్పర్ అసిస్టెంట్ పాత్రుడు, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, సర్వేయర్ బుజ్జిబాబు,కూటమి నాయకులు, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మడిగుంట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం. :-తహసిల్దార్ రామకృష్ణ





**చింతపల్లి సెప్టెంబర్ 20 పెన్ పవర్ :-**అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ప్రజావసరాలపై పరిపూర్ణ ఆలోచనతో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని స్థానిక తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. ఎన్డీఏ కూటమి లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని మండలంలోని పెదబరడ పంచాయితీ మడిగుంట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం, ఈవోపీఆర్డి శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా అవసరాలైన నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీలో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కృషి చేయడంతో పాటు, సామాజిక పింఛను సొమ్ము రూ,1000 పెంచి 4000 రూపాయలు చొప్పున అందించడం. ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు అందించడం, అన్నదాతలకు రూ.1,674.47 కోట్లు, స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు అందజేత,
పేదల ఆకలి తీర్చేందుకు రూ.5 కే అన్న క్యాంటీన్లలో భోజనం, భూ హక్కు చట్టం రద్దు,విజయవాడ ప్రాంతం ముంపుకి గురైనప్పుడు చంద్రబాబు నాయుడు బస్సులో బస చేసి ప్రతి ఒక్కరికి భోజనాలు, కనీస మౌలిక సదుపాయాలు అందే విధంగా చూడటం, అవే కాకుండా డ్రోన్లతో భోజనాలు, నిత్యవసర సరుకులు అందజేయడం వంటి మంచి కార్యక్రమాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనంతరం మడిగుంటలో త్రాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు చెప్పగా, త్రాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అట్టి విధంగానే గ్రామంలో అంగన్వాడి భవనం కావాలన్నారు. దానికి కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి అంగన్వాడి కేంద్రం ఏర్పాటు అయ్యే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22న మర్రిపాలెం లో "ఇది మంచి ప్రభుత్వం"

మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 20:**ఈనెల 22వ తేదీ ఆదివారం మండలంలోని మూలపేట పంచాయతీ, మర్రిపాలెంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం ఉన్నట్టు మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొననున్నట్టు దొరబాబు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

## జోగుంపేటలో "పిఎం జన్ మాన్ " కార్యక్రమం



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 20:**
మండలంలోని రాజేంద్రపాలెం పంచాయతీ, జోగుంపేట గ్రామంలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్ పీట సింహాచలం, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పి ఎం జన్ మాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి పివిటిజి కుటుంబం యొక్క వివరాలను సేకరించారు. అలాగే గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలను గుర్తించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాగసుధా లక్ష్మి , ఏఎన్ఎం రాజేశ్వరి, వెటర్నరీ అసిస్టెంట్ గంగాదాసు, వెలుగు ప్రవీణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మన్ననతో కొయ్యూరు, మంప, ఎస్ఐ ల సేవలు అమోహం.





● బదిలీ పై వెళ్లిన ఎస్ ఐ రాజారావు, లోకేష్ కుమార్ లకు ఘనంగా సన్మానం.

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 20:** సహజంగా పోలీసులంటే ఒకింత భయం.. అందులోను ఎస్ ఐ లంటే మరింత భయం అనేది కొన్నేళ్లు గా ఉండే నానుడి. మరేమో గానీ.. కొయ్యూరు, మంప స్టేషన్ల ఎస్ ఐ లంటే ఈ మండల వాసులకు ఎందుకో.. ఇంత అభిమానం.. వివరాల్లోకి వెళితే కొయ్యూరు ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్ కుమార్ లకు బదిలీ పై వెళుతున్న నేపథ్యంలో వీరిద్దరికి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మానం అత్యంత ఘనంగా జరిగింది. కొయ్యూరు ఎస్ ఐ గా పనిచేసిన ఎస్ ఐ రాజారావు ను నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా, మంప ఎస్ ఐ గా పనిచేసిన లోకేష్ కుమార్ కు విశాఖ వి ఆర్ కు బదిలీ పై వెళ్లే తిరిగి అశేష ప్రజల మన్ననలు పొందిన విరిద్దరికీ మండల నలుమూలల నుంచి అన్ని పార్టీలకు చెందిన నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీ మాజీ ప్రజాప్రతినిధులంతా హాజరై దుశాలువాలతో అత్యంత ఘనంగా సన్మానం చేశారు. వీరితో పాటు అదనపు ఎస్ ఐ దేముడు, హెడ్ కానిస్టేబుల్ మూర్తి లను కూడా సన్మానం చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ముఖ్య అధితిగా పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ బాబు మాట్లాడుతూ... ఉద్యోగ ధర్మం లో ప్రతి ఒక్క పోలీస్ అధికారి ఒక చోట నుంచి మరో చోటికి రావటం, తిరిగి వేరే చోటకి
బదిలీ పై వెళ్ళటం అనేది సర్వసాధారణమే.. కొయ్యూరు, మంప స్టేషన్లలో పనిచేసి ఇంతటి ప్రజల మన్ననలు పొందటం పట్ల ఎస్ ఐ లు రాజారావు, లోకేష్ కుమార్ సేవలు ఏంతటి అమోహమో వీరి పట్ల ఉన్న ప్రజాభిమానం ఏంతనేది.. ఇక్కడ కు హాజరైన అభిమానులను చూస్తే..ఏంతటి గుర్తింపు పొందనది అమోహం అని ఏఒక్కరూ మర్చిపోలేనిదే అని ఎంపీపీ రమేష్ బాబు కొనియాడారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సైతం అమాయిక గిరిజనులకు గంజాయి అక్రమ రవాణా కు పాల్పడకుండా,సారా తయారు తో కలిగే నష్టాన్ని అవగాహనా పర్చుతూ ఏంతో మంది యువత కు ఉద్యోగ, ఉఫాది వైపు ద్రుష్టి మలిచే విధంగా ఏడ్యూకెట్ చేసి వారిని మంచి మార్గంలోకి తీసుకువచ్చిన ఘనత మూడు దశాబ్దాలు గా ఈ ఇద్దరు ఎస్ ఐ లకే దక్కుతుందని ఎంపీపీ అన్నారు. సి ఐ వెంకటరమణ మాట్లాడుతూ... సి ఐ గా బదిలీ పై ఇక్కడ కు వచ్చిన తనకు తక్కువ టైమ్ లోనే వీరిద్దరి విధుల నిర్వహణలో ఏ ఒక్క పని తలపెట్టిన అనదికాలంలోనే పూర్తి చేసి అందించే ఎస్ ఐ రాజారావు, లోకేష్ కుమార్ ల విధుల పట్ల అంకితభవమే కాక ఇంత మంది అభిమానం పొందటం పట్ల సి ఐ వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మూడేళ్ళ పాటు కొయ్యూరు, మంప ఎస్ ఐ లుగా పనిచేసి అన్ని వర్గాల రాజకీయ పార్టీల నాయకులు, అన్ని ప్రాంతాల ప్రజలు తమకు సహకరించి ఇంతటి అభిమానం చూపటం పట్ల మేమేప్పటి ఈ ప్రాంత ప్రజలు గుర్తింపు మర్చిపోలేమని ఎస్ ఐ లు రాజారావు, లోకేష్ కుమార్ లు ఈ వీడ్కోలు, సన్మాన సభలో ఇక్కడకు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎస్ ఐ ల వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో వైస్ ఎంపీపీ లు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ,వైసీపీపార్టీ నాయకులు గాడి సత్యనారాయణ,అధ్యక్షులు జల్లి బాబులు, బండి సుధాకర్, మట్టపర్తి రాజబాబు, టీడీపీ జిల్లా టిఎన్టియూసి ప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి,
మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, కాకూరి చందరావు,, మాజీ ఎంపీపీ సత్యనారాయణ,సుర్ల చంద్రరావు, ఇరువాడ సత్యనారాయణ,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు, ఎంపీడీఓ మేరీరోజ్, రెవిన్యూ అధికారి దుమంతి సత్యనారాయణ, బీజేపీ నాయకులు అప్పలరాజు, కిరణ్ మాస్టారు, జనసేన నాయకులు మేడి బోయిన చక్కరావు (చిన్న),వర్తక సం
ఘ నాయకులు,పలువురు ఉద్యోగులు, పోలీస్ అధికార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన,30 యూనిట్లు రక్తం సేకరణ..







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.
దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వారోత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణానికి దానం చేసిన వారు అవుతారని దాతలు మరింతగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆకాంక్షించారు.జిల్లాలో రక్తపు నిలువలను పెంచేందుకు అన్ని వర్గాల వారు కృషి చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి సహకరించాలని కోరారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు.
ఈ రక్తదాన శిబిరంలో 30 యూనిట్లు రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభిమానులకు,బిజెపి నాయకులకు కళాశాల విద్యార్థులు పలువురు అభినందించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజీవ్, రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ లోహితస్, హర్ష,సభ్యులు గౌరీ శంకర్,బీజేపీ నాయకులు ఉమామహేశ్వరరావు,పాంగి రాజారావు, శాంతకుమారి, రాఘవేంద్రరావుతదితరులు పాల్గొన్నారు.

## వి.చెరపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ వి.చెరపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ పిఆర్ జెఈ జ్యోతి బాబు పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు కొండలరావు,తెలుగు యువత అధ్యక్షుడు మురళి కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది అయినా అగ్రికల్చర్ అసిస్టెంట్ సింహాచలం, సర్వేయర్ ఆదినారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ సన్యాసిరావు, మహిళా పోలీసు శాంతి, కూటమి నాయకులు మురళి భూపతి, అరడ గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.....



● మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ......



**నాతవరం పెన్ పవర్ (సెప్టెంబర్ 20):** ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం అనే పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా నందిపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ 1000 రూపాయలు పెన్షన్ పెంపు 16, 437 టీచరు పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ,ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు,ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాల చెల్లింపు,మూడు మండలాల్లో వచ్చిన వరదలకు కూటమి ఆధ్వర్యంలో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా నిత్యవసరాలు,వంట సామాగ్రి పంపిణీ ప్రజలను పునరావస ప్రాంతాలకు చేర్చడం, నియోజకవర్గంలో పలు రహదారులు సిసి రోడ్లు డ్రెనేజీల,అలాగే దీపావళి కానుకగా గృహిణులకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఇచ్చిన హామీల అమలకు కోటమీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. అదేవిధంగా మండలంలో గల చెర్లోపాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించే ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొనడం జరుగుతుందని దీనికి మండలంలో గల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం, మండల తెలుగు రైతు అధ్యక్షులు పైల సూరిబాబు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ, బిజెపి సీనియర్ నాయకులు లక్కోజ్ విక్రమ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శెట్టి ట్టి గోపి,జీవిరెడ్డి రాజబాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి నూకరాజుకు సర్పంచుల పరామర్శ



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 20:**గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, విశాఖపట్నంలోని ఆయుష్మాన్ ఆస్పత్రిలో చికిత్స పొందిన జడ్పీటిసి వారా నూకరాజును శుక్రవారం పలువురు సర్పంచులు పరామర్శించారు. మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలి నాయుడు, సర్పంచులు జంపా రాజకుమారి, రావుల వెంకటలక్ష్మి, కోడా రాజు మొదలగువారు పరామర్శించి జెడ్పీటిసి ఆరోగ్య వివరాలను ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# జీవీఎంసీ 56వ వార్డులో "ఇది మంచి ప్రభుత్వం"



● కార్యక్రమాన్ని ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** జీవీఎంసీ 56వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా హాజరైన ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ సంక్షోభంలోను సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని, మూడు నెలలకు ఒకసారి ప్రజలచేత అనిపించుకుంటుంది మన కూటమి ప్రభుత్వమని అన్నారు. ఈ వంద రోజుల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి, ఐదు రూపాయలకే పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్లను పునర్ ప్రారంభించి, పెన్షన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి, రూ.4 వేలు ఇవ్వడమే కాకుండా ప్రతినెల ఒకటో తారీకున ఉద్యోగులకు జీతాలు ఇస్తూ, నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ.. మెగా డీఎస్సీ, ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చెయ్యడం ఈ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, జోన్-5 జోనల్ కమిషనర్ రాము, డి ఈ ఏడుకొండలు, ఏపీడి చిరంజీవి పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు..



పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక




**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** పోలీసు సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే" జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. గ్రీవెన్స్ డే నిర్వహించుటలో భాగంగా సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన కాఫీ తోటలను పరిశీలించిన ఉద్యానవన అధికారిణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండ చరియాలు విరిగిపడి నష్టపోయిన కాఫీ తోటలను ఉద్యానవన అధికారిణి అరుణకుమారి శుక్రవారం పరిశీలించారు.మండలంలో గల జీకే వీధి పంచాయతీలో లంకపాకలు గ్రామంలో కొండ చరియాలు విరిగిపడి నష్టపోయిన తోటలను పరిశీలించి నష్టపోయిన తోటలను నమోదు చేశారు. లంకపాకలు గ్రామంలో సుమారు 12 ఎకరాల వరకు కాఫీ తోటలు ధ్వంసం అయినట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ సి చిన్నారావు, లైజన్ వర్కర్లు, కాఫీ రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** శ్రీ వరాహ లక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## జిల్లా ఎస్పీ దీపిక ఐపిఎస్ ఆదేశాలతో..



● రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు





**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించారు. దేవరపల్లి మండలం, శ్రీరామపురం జంక్షన్ వద్ద ఎస్సై టీ.మల్లేశ్వరరావు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద కారును తనిఖీ చేయగా 64 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తూ ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు. గంజాయి, కారు మరియు 3 మొబైల్ ఫోన్ లను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్ కు తరలించారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 64 కేసులు నమోదు చేశారు. హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుల పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 212 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందిపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 359 కేసులు నమోదు చేసి, ఈ-చలానాగా రూ.91వేల 065లు విధించారు. జిల్లా పోలీసులు రైడ్ చేసి, 4 కేసులు నమోదు చేసి, 4 గురు నిందితులను అదుపులోకి తీసుకుని, 9 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్న పోలీసులు. జిల్లా ఎస్పీ దీపిక ఆదేశాలతో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, యువత అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనకుండా మరియు సైబర్ క్రైమ్స్ గూర్చి పోలీసు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** జీవీఎంసీ 90వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు ప్రారంభించారు. ఈయనతో పాటు 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భముగా గణబాబు మాట్లాడుతూ సంక్షోభంలోను సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని, మూడు నెలలకు ఒకసారి ప్రజలచేత అనిపించుకుంటుంది మన కూటమి ప్రభుత్వమని అన్నారు. ఈ వంద రోజుల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి, ఐదు రూపాయలకే పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్లను పునర్ ప్రారంభించి, పెన్షన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి, రూ.4 వేలు ఇవ్వడమే కాకుండా ప్రతినెల ఒకటో తారీకున ఉద్యోగులకు జీతాలు ఇస్తూ, నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ.. మెగా డీఎస్సీ, ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చెయ్యడం ఈ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ ఎలమంచిలి ప్రసాద్, జోన్ 8 జోనల్ కమిషనర్ హేమావతి, ఈఈ రత్నాకర్, అప్పలనాయుడు, ఏఎంహెచ్ఓ, ఏపీడి శ్రీరామ్, 91వ వార్డు ప్రెసిడెంట్ నారపల్లి సత్తిరాజు, నరవ అనుష, నరవ పైడిరాజు, జగన్మోహన్, సురేష్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గత వర్షాలకు విజయవాడలో ప్రభుత్వం తరుపున సేవలందించిన పారిశుద్ధ కార్మికులకు సన్మానించి ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు.

## గోపాలపట్నం రైతు బజార్లో అన్నా క్యాంటీన్ను..



ప్రారంభించిన ఎంపీ భరత్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** జీవీఎంసీ 92 వ వార్డు, గోపాలపట్నం రైతు బజార్ దరి అన్నా క్యాంటీన్ ను విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీభారత్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు ప్రారంభించారు. అన్నా క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం అక్కడే మహిళలకు స్వయంగా వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వంద రోజుల పాలనలో చేయాల్సినంత అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు..

## యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన





**గాజువాక : పెన్ పవర్, సెప్టెంబర్ 20:** పెదగంట్యాడ సిద్దేశ్వరం గ్రామంలో యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు పదివేల మందికి అన్న కార్యక్రమం పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొన్నారు. గణపతి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సిద్దేశ్వరం గ్రామంలో ప్రతి సంవత్సరం అన్నసంతర్పణ అయితేనేమి కుంకుమ పూజలు దీపారాధనలు మన గాజువాక నియోజకవర్గానికే తలమానికంగా ఉందన్నారు . భక్తులకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలు చక్కగా చేస్తున్నారని, ప్రతి సంవత్సరం భారీ అన్న సమారాధన నిర్వహిస్తూ, ఘనంగా గణపతి దేవుని ఊరేగించి నిమజ్జనం చేస్తున్నారని గణపతి లడ్డు కూడా ప్రతి సంవత్సరం 50.000 కి పైగే పాట అవుతుంది ఇలా చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ప్రతి సంవత్సరం సిద్దేశ్వరం యూత్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు . పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వంశి రెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరం యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్. గ్రామ పెద్దలు. రామాలయం కమిటీలు. మహిళలు. యువకులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గునుపూడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం....



**నాతవరం పెన్ పవర్ ( సెప్టెంబర్ 20):** వంద రోజుల్లోనే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని టిడిపి అనకాపల్లి పార్లమెంట్ సెక్రటరీ కొండ్రు మరిడియ్య అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం మండలంలో గల గునుపూడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మరిడియ్య మాట్లాడుతూ 100 రోజుల్లోనే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనిని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలకు ప్రణాళికలు మొదలైనవి ప్రజలుగా తెలియజేసి ఇది ఇది మంచి మన ప్రభుత్వం అని తెలియజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పోలుపర్తి సాయి, భూత్ ఇంచార్జ్ సుర్ల శ్రీనివాస్,ళ్ళ వెంకటరమణ,మాజీ సర్పంచ్ సుర్ల స్వామినాయుడు, టిడిపి యూత్ లీడర్ పాడిశెట్టి శివ,టి వెంకటేష్,ఏవో పార్థసారథి, సెక్రటరీ సత్యనారాయణ, సాంకేతిక సహాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా దుర్గా అమ్మవారి పందిరి రాట మహోత్సవం



**గాజువాక: పెన్ పవర్ సెప్టెంబర్ 20:** జీవీఎంసీ 66వ వార్డు శ్రీ కనకదుర్గ చిల్లర వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో దసరా నవరాత్రి పూజా మహోత్సవానికి పందిరి రాట పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 76 వార్డు వైసిపి ఇన్చార్జ్ దొడ్డి రమణ, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పాల్గొని దుర్గా అమ్మవారి పందిరి రాట మహోత్సవం నిర్వహించారు. పందిరి రాట కార్యక్రమము వేద పండితులు శర్మ పర్యవేక్షణలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే దసరా మహోత్సవాలు చిల్లర వర్తక సంఘం సభ్యులు నిర్వహిస్తున్నారని అన్నారు. నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ మూడో తేదీ నుండి మొదలై 14వ తేదీ వరకు మహోత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, నగేష్, సతీష్, రఘు, కిరణ్, వినోద్, చక్రి, కృష్ణ, రాము, గోవింద్, దిలీప్, రవి, శ్రీను విగ్రహ దాతలు సత్యవతి, కృష్ణ చిల్లర వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం సబ్సిడీ పై" రాజ్ మా చిక్కుళ్ల "విత్తనాలు పంపిణీ



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 20:** శుక్రవారం మండలంలోని చీడిపాలెం రైతు సేవ కేంద్రంలో 90 శాతం సబ్సిడీపై రైతులకు రాజ్ మా చిక్కుళ్ళు విత్తనాలను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారిని ఉమాదేవి, సిబ్బంది సమక్షంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లి బాబులు, వైసిపి విద్యార్థి విభాగ యువ నేత సమిరెడ్డి కృప చేతుల మీదుగా రైతులకు అందజేశారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ పరిధి గ్రామాలతో పాటు, మర్రివాడ పంచాయతీ పరిధిలోని లూసాం, నిమ్మలగొంది గ్రామాల గిరిజన రైతులకు 90 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేయనున్నట్టు ఏవో ఉమాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సాగిన సంజీవ్, వంతల నారాయణ, వ్యవసాయ సిబ్బంది సతీష్ పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి చేసే మన ప్రభుత్వం "ఇది మంచి ప్రభుత్వం"

విశాఖ ఎంపీ శ్రీ భరత్. ఎమ్మెల్యే వెలగపూడి.





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 20:** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం విశాఖ తూర్పు నియోజకవర్గ 12 వ వార్డ్ తోటగరువు టిడిపి కార్యాలయం లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" పాదయాత్రను విశాఖ ఎంపీ శ్రీ భరత్. ఎమ్మెల్యే వెలగపూడి. ప్రారంభించారు.
ప్రజాభీష్టం మేరకు, ప్రజా అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని ఎంపీ శ్రీ భరత్ అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు మాత్రమే అయినప్పటికీ
ప్రజల గుండెల్లో నిలిచిపోయే ముఖ్యమైన హామీలు నెరవేర్చామని తెలిపారు. ఉద్యోగులు బదిలీలు, పరిపాలన సౌలభ్యం మేరకు అనేక కార్యక్రమాల రూపకల్పన లో ప్రభుత్వ నిమగ్నమై ఉందని అన్నారు. మెగా డీఎస్సీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,
ఒకటో తేదీ కి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, జాప్యం లేకుండా పెన్షన్ల పంపిణీ వంటి హామీలు నెరవేర్చామని, దేవస్థానం భూముల క్రమబద్ధీకరణకు త్వరలో ఒక స్పష్టత రానున్నదని హామీ ఇచ్చారు. తూర్పు నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతారని, రైతు బజార్, జూనియర్ కాలేజ్ హామీలకు కట్టుబడి ఉన్నామని అన్నారు.
అనంతరం స్థానిక ప్రజల వద్దకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టికర్ గోడకు అంటించి ,కరపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి12 వార్డ్ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు. గాడి ఏదువాక సన్యాసిరావు.11 వార్డు అధ్యక్షులు ముగడరాజారావు. జ్యోతి. బిజెపి జనసేన నుండి సుబ్బలక్ష్మి.పొట్టి అప్పారావు. ఏపీడి గంగాధర్.సచివాలయ వివిధ విభాగాల సి డి ఓ డ్వాక్రా సంఘాలు.పార్టీ శ్రేణులు ,నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## లంబసింగి కుర్రోడు సాయిరామ్ పడాల్ ఎస్ఐ కొలువు సాధించిన గిరిజన యువకుడు

● తండ్రి మరణిస్తే కూలి పనులు చేసి చదివించిన తల్లి గోవిందమ్మ





**చింతపల్లి సెప్టెంబరు 20 పెన్ పవర్ :-** చిన్న వయస్సులోనే తండ్రి మరణించడంతో తల్లి కూలి పనులు చేసుకుంటూ కొడుకును చది వించింది. ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో విద్యాభ్యా సం చేశాడు. పేదరికంలో పెరిగిన గిరిజన యువకుడు కృషి, పట్టుదలతో చదివి సబ్ ఇన్స్పెక్టర్గా ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం అనంతపురం పోలీసు ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్నాడు. అతడే లంబసింగికి చెందిన బోనంగి సాయిరామ్ పడాల్. సాయిరామ్ పడాల్ తల్లి గోవిందమ్మ, అక్కలతో సాయిరామ్ పడాల్ మండలంలోని లంబసింగికి బోనంగి సత్యనారా యణ పడాల్, గోవిందమ్మల చిన్న కుమారుడు సాయిరామ్ పడాల్. సత్యనారాయణ పడాల్ గిరిజ న సహకార సంస్థలో సేల్స్ మాన్ గా పనిచేస్తూ 2008లో అనారోగ్యంతో మృతి చెందారు. జీసీసీలో కారుణ్య నియామకాలు లేకపోవడంతో గృహిణి అయిన భార్య గోవిందమ్మకు ఎటువంటి ఉద్యోగం రాలేదు. అప్పటి వరకు గృహిణిగా ఉన్న ఆమె కుటుంబ పో షణ కోసం వ్యవసాయ కూలిగా మారింది. గ్రామంలో కూలి ప నులు చేసుకుంటూ ఇద్దరు కూమార్తెలు లక్ష్మీప్రసన్న, తనుజలను జనరల్, బీఎస్సీ నర్సింగ్ చదివించింది. చిన్న కుమారుడు సాయిరామ్ పడాల్ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు లంబసింగి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేశాడు. 2016లో చింతపల్లి ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ గ్రూపులో చేరాడు. తర్వాత చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేశాడు. గిరిజన సంక్షేమ శాఖ పోస్టు మెట్రిక్ వసతి గృహా ల్లో నివాసముంటూ ఇంటర్, డిగ్రీ పూర్తిచేశాడు. చిన్నప్పటి నుంచి సాయిరామ్ క్రీడల్లోనూ ముందుండేవాడు. పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలని కలలు కనేవాడు. డిగ్రీ పూ ర్తి చేసుకోగానే 2023లో సబ్ ఇన్స్పెక్టర్ నోటిఫికేషన్ వచ్చింది. వెంటనే దరఖాస్తు చేసుకుని ప్రిపరేషన్ ప్రారం భించాడు. మూడు నెలలపాటు కాకినాడలోని ఓ ప్రైవేటు శిక్షణ కేంద్రంలో ఎస్ఐ ఎంపిక కోసం కోచింగ్ తీసుకున్నాడు. 2023 ఫిబ్రవరిలో ప్రిలిమ్స్, సెప్టెంబరులో ఫిజికల్, అక్టోబ రులో మెయిన్స్ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణులయ్యాడు. 2024 ఫిబ్రవరిలో సబ్ ఇన్స్పెక్టర్గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం అనంతపురం పోలీసు ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందుతు న్నాడు. వచ్చే ఏడాదికి శిక్షణ పూర్తికానున్నది. ఈ సంద ర్భంగా సాయిరామ్ పడాల్ విలేకరులతో మాట్లాడుతూ. ప్రణాళికతో విద్యలో ప్రతిభ కనబర్చితే సాధించలేనిదంటూ ఏమీలేదన్నారు. వ్యక్తిగత క్రమశిక్షణ, పట్టుదల, విద్యపై ఆసక్తి ఉంటే లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చున్నారు.

## "ఇది మంచి ప్రభుత్వం" ఇది మన ప్రభుత్వం :ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





● పాల్గొన్న కలెక్టర్ ప్రసాద్. టీడీపీ ఇన్చార్జి సుధాకర్. .

**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 20:**ప్రజాభీష్టం మేరకు, ప్రజా అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 27వ వార్డు నెహ్రూ బజార్ వద్ద జరిగిన "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు మాత్రమే అయినప్పటికీ
ప్రజల గుండెల్లో నిలిచిపోయే ముఖ్యమైన హామీలు నెరవేర్చామని తెలిపారు. ఉద్యోగులు బదిలీలు,
పరిపాలన సౌలభ్యం మేరకు అనేక కార్యక్రమాల రూపకల్పన లో ప్రభుత్వ నిమగ్నమై ఉందని అన్నారు. మెగా డీఎస్సీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,
ఒకటో తేదీ కి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, జాప్యం లేకుండా పెన్షన్ల పంపిణీ వంటి హామీలు నెరవేర్చామని స్పష్టం
చేశారు. దక్షిణ నియోజకవర్గంలో ఓల్డ్ సిటీ ని గోల్డ్ సిటీ గా మారుస్తామని, సీ. ఎస్ .ర్ నిధులతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతారని, నెహ్రూ బజార్ ఆధునీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజల వద్దకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టికర్ గోడకు అంటించి ,కరపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేందీర ప్రసాద్ , టీడీపీ సౌత్ ఇన్చార్జి సుధాకర్ వుడా సెక్రటరీ కీర్తి. జనసేన సౌత్ ఇన్చార్జి శివ ప్రసాద్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ వీరా రావు మాజీ కార్పొరేటర్ రాజు, జనసేన 27 వార్డ్ అధ్యక్షులు చంటి , 27 వార్డ్ టీడీపీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ,పార్టీశ్రేణులునాయకులు , ప్రజలు పాల్గొన్నారు...


## సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగిన ప్రభుత్వం





జనసేన పార్టీ నాయకులు గొర్లె వీర వెంకట్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ జి.అద్దర వీధి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ నిర్వహించే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంక్షోభంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమం, అభివృద్ధి పనులను గురించి వివరించారు.అలాగే నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ మేగా డీఎస్సీలో నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేపట్టటం అభినందనీయమని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు అధికారులు ప్రభుత్వం యొక్క విధివిధానాలను వివరిస్తూ ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వేయడం జరుగుతుందని, గత ప్రభుత్వ హయాంలో జీతాలు ఎప్పుడు పడతాయో తెలియని స్థితిలో ఉండేదని వివరించారు. పేదవాని ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు, పింఛన్ ఒకేసారి 1000 రూపాయలు పెంచుతూ 4000 రూపాయలు పంపిణీ చేయడం, ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల పింఛన్దారులకు ఒక్కొక్కరికి ఏడు వేల చొప్పున పంపిణీ చేయడం అభినందనీయమని వివరించారు. పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టడం గర్వకారణమని వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం యొక్క విధి విధానాలను వివరించే స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొర్ర బలరాం, ముక్కలి మహేష్,మామిడి బాలయ్య, అపరంగి ఈశ్వరరావు, గడుతూరి పరమేశ్వరరావు,తగ్గి శారద, అప్రంగి చంటిబాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వంద రోజుల్లో రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించిన ఘనత చంద్రబాబు నాయుడుదే.......



**మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు....**



**నాతవరం పెన్ పవర్ (సెప్టెంబర్ 20):** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి, ప్రభుత్వగంలో ఉద్యోగావకాశాలు కల్పించారని మాజీ డిసిసిబి డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలో గల వైబి.పట్నం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లను పెంచి అవ్వాతాతలకు ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతుల భూములను లాక్కునేందుకు పన్నిన కుట్రను చంద్రబాబు ఎదుర్కొని,ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు.పేదలకు అన్నం దొరికేలా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారిని ఆకలి నుంచి రక్షించారని తెలిపారు.అదే విధంగా,గత ప్రభుత్వ కంటే భిన్నంగా ఉద్యోగుల జీతాలను సమయానికి చెల్లించారని అన్నారు.విజయవాడలో వరదల సమయంలో,పది రోజులు పాటు నిద్రాహారాలు మాని చంద్రబాబు చేసిన కృషి వల్ల సత్వరంగా సాధారణ స్థితి నెలకొన్నట్లు తెలిపారు.వంద రోజుల్లో రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించిన చంద్రబాబుకు, నర్సీపట్నం లో 100 రోజుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అయ్యన్న పాత్రుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 20:-** గణనాథుడు భక్తులందరినీ ఎటువంటి విఘ్నములు కలగకుండా చూడాలని వేడుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.
శుక్రవారం నగర మేయర్ చినగదిలి నేతాజీ నగర్ వద్ద శ్రీ లలితా పరమేశ్వరి ఆలయం ప్రాగణంలో మహావీర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై అన్న ప్రసాదం భక్తులకు అందించారు.
ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నేతాజీ నగర్ మహావీర యూత్ సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం జరగడం ఎంతో సంతోషమని తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరకు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.
అలాగే ఘనములకు అధిపతి అయిన గణనాథుడు ప్రతి భక్తుడిని ఎటువంటి విఘ్నములు లేకుండా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అలాగే విశాఖ నగర అభివృద్ధి చెందే విధంగా ప్రతి పనిలో ఉండి నగరం అభివృద్ధి చెందేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు.
ఈ అన్న సమారాధన కార్యక్రమంలో మహావీర యూత్ కమిటీ సభ్యులు రాము సాయి కొండల గణేష్, పోతన భరత్, నల్ల వంశీ, జి మురళి, ఛానల్ వెంకట అప్పారావు, జి శ్రీను వాస్, రాయిని వెంకట అప్పారావు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ రోడ్డు సమస్య కలెక్టర్. టిడిపి ఇన్చార్జి దృష్టికి



● టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్.కొత్తూరు జాతీయ రహదారి నుండి రంపుల వరకు సుమారు 12 కిలోమీటర్ల రోడ్డు గతంలో ప్రభుత్వం మంజూరు చేసిందని, తారు రోడ్డు మరియు కల్వట్లు బ్రిడ్జిలు మంజూరు చేశారని,అయితే కొంతవరకు పనులు చేసి మిగతా పని అసంపూర్తిగా వదిలివేయడం జరిగిందని,ఈ రహదారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్,పాడేరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరిల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర తెలిపారు.గతంలో ఈ రహదారిపై సెల్ టవర్ నిర్మించే వారు రోడ్లపై గోతులు తీసి అసంపూర్తిగా వదిలేశారని,ఈ ప్రాంతంలో బస్సు సౌకర్యం ప్రజలకు అందుబాటులో ఉండేదని అయితే రోడ్డు సక్రమంగా లేకపోవడంతో బస్సు సౌకర్యం కూడా ఆర్టీసీ అధికారులు నిలిపివేయడం జరిగిందని దీంతో సుమారు 6 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే 108 అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి నెలకొందని ఈ విషయంపై అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాడేరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు ఓలం ఈశ్వరరావు,నాగేంద్ర, బాబురావు, చిన్నబ్బాయి, బాలరాజు తోపాటు గోవాడ గ్రామస్తులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

### బలపం పంచాయతీలో

# వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టుల పరిశీలన

**వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరిన:- జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కోరాబు అనూష దేవి**







**చింతపల్లి సెప్టెంబర్ 20 పెన్ పవర్** :-చింతపల్లి మండలం లో గల అతి మారుమూల బలపం పంచాయితీ లో సర్పంచ్ కొర్రా రమేష తో కలిసి సందర్శించిన జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎం పి పి కొరాబు అనూష దేవి.

ఈసందర్భంగా వారు పంచాయతీ లో గల పలు గ్రామాలు సందర్శించి ఈమధ్య తుపాను వలన నష్ట పోయిన వరి పొలాలు కల్వర్టు లు పరిశీలించారు.ముఖ్యంగా కల్వర్టులు కొట్టుకొని పోవడం వలన రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నామని,ఏమైనా జబ్బులు వేస్తే ఆసుపత్రికి వెళ్లాలన్నా, అంబులెన్స్ రావాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నామనీ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.కోరుకొండ నుండి బూరుగు బయలు గ్రామాల మధ్యనగల కాలువపై కల్వర్టు లేక సుమారు ఆరు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు.గతంలో ప్రస్తుతం ఉన్న పిఓ గారు ఎఎస్పీ గారు అప్పటి శాసనసభ్యులు స్వయంగా పరిశీలించారు.కలవర్టు నిర్మాణానికి హామీ ఇచ్చారు.కానీ ఇంతవరకు అది జరగలేదనీ ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.అదే క్రమంలో చెరువూరు నుండి గిల్లేలుబంద మధ్య కాలువపై గల కల్వర్టు ఈవర్షాలకు కొట్టుకొని పోయిందని దీనివల్ల సుమారు ఎనిమిది గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయింది.చాలా ఇబ్బందులు పడుతున్నామని ఈ రెండు కల్వర్టు పూర్తి చేయాలని కోరారు.దీనిపైన స్పందించిన జడ్పిటిసి, ఎంపిపి వాస్తవ విషయాలను గౌరవ కలెక్టర్ గారికి, గౌరవ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారి దృష్టి కి తీసుకొని వెళ్ళి ఈరెండు కల్వర్టు ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే లోతుగడ్డ బ్రిడ్జి నుండి మూలగరువు వరకు గల రోడ్డు పూర్తి పాడైందని దీనిని కూడా అధికారులు దృష్టి లోకి తీసుకుని వెళ్తామన్నారు.పంచాయితిలో గతంలో నిర్మాణానం చేపట్టిన గ్రావెల్ రోడ్లు ఈ వర్షాలకు పూర్తి దెబతిన్నాయనీ వాటి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీమతి దురియా పుష్పలత, చింతపల్లి ఎంపిటిసి చిందాడ జయలక్ష్మి, వైస్ సర్పంచ్ పార్టీ నాయకులు గబులంగి మోహన్, బాబురావు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం.

- ముంచంగిపుట్టులో మండల స్థాయి ఆటల పోటీలు
- మండల విద్యాశాఖ అధికారి కూడ కృష్ణమూర్తి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 20.** ఆటల పోటీల వలన విద్యార్థులలో మానసిక ఉల్లాసం, చదువు పట్ల ఆసక్తి, పోటీ తత్వం కలుగుతుందని మండల విద్యాశాఖ అధికారి కే కృష్ణమూర్తి అన్నారు. ముంచంగిపుట్టు మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులతో (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆటల పోటీలను శుక్రవారం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, రన్నింగ్ మొదలైన ఆటల పోటీలను నిర్వహించి ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు భోజనాలు సైతం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె కృష్ణమూర్తి తో పాటు బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్యాలరావు, తిరుపతిరావు, మండల కన్వీనర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు రామారావు, రాధాకృష్ణ, అనంతరావు మండలంలో గల అన్ని ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## మర్రిపాలెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం....





**నాతవరం పెన్ పవర్ (సెప్టెంబర్20)** మండలంలో గల మర్రిపాలెం గ్రామంలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పథకాలు తెలియజేసే స్టిక్కర్లను అతికించారు.ఈ కార్యక్రమాన్ని హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వమన్నారు. మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుంటోందన్నారు. పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు,ఒకటో తేదీకే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం చేస్తుందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాకును రద్దు చేసే ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు.ఇది ప్రభుత్వాన్నే రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,
మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అచ్చిరాజు,ఎంపిడిఒ హనుమంతరావు, డిటి సురేష్, ఏపిఒ చిన్నారావు, ఏసిఎం లక్ష్మి, సెక్రటరీ రమణ, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ కృష్ణ,వెల్ఫేర్ అసిస్టెంట్ సాయితో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి -భీమిలి ఎమ్మెల్యే గంటాలి





**భీమిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 20. :** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పరిపాలిస్తు న్న కూటమి ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. ఆనందపురం ఎం.పి.డి. ఓ. కార్యాలయంలో శుక్రవారం జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి ఆయన ము ఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కట్టుబడి ఉన్నా మని పునరుద్ఘాటించారు. విపత్తు వచ్చినప్పు డు స్పందించిన తీరే ప్రభుత్వ పనితీరుకు ప్రా మాణికమని, విజయవాడ వరదలు, విశాఖప ట్నం హూద్ హూద్ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు గుండెల్లో పెట్టుకునేలా చేసిందని తెలిపారు. ఈ రెండు సందర్భాల్లో కూడా చంద్రబాబు స్థానికంగా ఉండి, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకూ చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విజయవాడ వరదల్లో ముఖ్యమంత్రి పని తీరుకు 97 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. రైలు ప్రమాద స్థలాన్ని కూడా హెలికాప్టర్ ఎరియల్ సర్వే చేసిన గొప్పతనం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేకత పనులతో అయిదేళ్లలో వైసీపీ 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోయిందని తెలిపా రు. నిరుద్యోగ యువత భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా 16,347 పోస్టులలో మెగా డీఎస్సీ, పేదల ఆకలి తీర్చడానికి రూ.5 కే భోజనం అందించే అన్నా క్యాంటీన్లు, రూ.1,000 పెన్షన్ పెంపు, ప్రజలను భయభ్రాంతులను చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు చేశామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 సిలిండర్లు పథకాలు తొందర్లోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండ లాల్లోని 64 పంచాయతీలను జీ.వీ.ఎం.సీ.లో విలీనం చేయనున్నామని, భీమిలి పట్టణంలోని మూడు ప్రధాన రోడ్లను విస్తరించనున్నట్టు వెల్లడించారు. భీమిలి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష నిర్వహిం చనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, జి.సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు

## "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో కిరణ్ కుమార్, తహసిల్దార్ అప్పలస్వామి.

-100 రోజుల పాలనలో ప్రజలు మెచ్చే పాలన అందించం
-టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, సర్పంచ్ లక్ష్మణ్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 20.** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమం అటహాసంగా ప్రారంభమైంది. మండలంలో కించాయిపుట్టు పంచాయితీలో గల కించాయిపుట్టు, గుమ్మ సిరగంపుట్టు గ్రామాలలో ఎంపీడీవో కిరణ్ కుమార్, తహసిల్దార్ అప్పలస్వామి ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు అయినందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమాన్ని గూర్చి ఇంటింటికి వెళ్లి "ఇది మంచి ప్రభుత్వం" స్టిక్కర్లను అంటించి ప్రభుత్వం 100 రోజులలో ప్రజలు మెచ్చిన కొన్ని ముఖ్యమైన అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం 100 రోజులలో చేసిన కార్యక్రమాలు నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ, పింఛన్ పెంపు, ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లో ప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు గూర్చి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో బలరాం వనబసింగి సర్పంచ్ లక్ష్మణ్, బిజెపి నాయకులు లక్ష్మణ్ రావు, జనసేన నాయకులుసూర్యనారాయణరావు వీఆర్వో రమేష్, పంచాయతీ కార్యదర్శి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## విడుదలైన మన్యం ధీరుడు

- బాణాసంచాతో, కోలాటాలతో సందడిగా వెంకటేశ్వర థియేటర్ ఆవరణ
- విద్యార్థులు, యువత మన్యం ధీరుడు చిత్రాన్ని తప్పక చూడాలి
- దేశభక్తిని రగిలించే మన్యం ధీరుడు చిత్రం వీక్షణం ఒక చారిత్రక అవసరం
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి రామ్





**విశాఖ సిటి పెన్ పవర్ సెప్టెంబర్ :** ఆర్ వీ వీ సత్యనారాయణ నిర్మాత దర్శకత్వం వహించ హీరోగా నటించిన మన్యం ధీరుడు చిత్రం అభిమానుల కోలహాలం మధ్య విడుద లైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి వెంకటేశ్వర థియేటర్ ఆవర ణలో పూర్తి పండుగ వాతావరణం నెలకొం ది. మందు గుండు సామాగ్రి , బాణాసంచాతో పూర్తిగా సందడిగా మారింది. ఈ సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడు తూ.. బ్రిటిష్ వారి గుండెల్లో సింహమై నిలిచిన అల్లూరి సీతారామరాజు జీవిత కథ ఆధారంగా నిర్మించిన మన్యం ధీరుడు చిత్రం ప్రతి ప్రేక్షకు డిలో దేశభక్తి కాంక్షను రగిలిస్తుందన్నారు. ముఖ్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల వారు మన్యం ధీరుడు చిత్రాన్ని తప్పక చూడాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందన్నారు. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందని సాక్షాత్తు పరమశివుడి ప్రతినిధిగా తాను భావించే సుబ్బిరామిరెడ్డి ఆశీస్సులు అందించారన్నారు. ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్న సుబ్బరామిరెడ్డి మన్యం ధీరుడు చిత్రాన్ని తప్పక చూస్తానని తెలియజేశారన్నా రు. అదే విధంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిక శాఖ మంత్రి విజేంద్ర కుమార్ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించి.. మన్యం ధీరుడు ఒక అద్భుత చిత్రం అని ప్రశంసించారన్నారు. ఈ చిత్రంలోని నమోస్తుతే భారతమాత పాటకు జాతీయ అవార్డు కోసం సిఫార్సు చేస్తానని చెప్పడం ద్వారా మన్యం ధీరుడు ప్రాముఖ్యత ఏమిటో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన నరేష్ డెక్కల అలాగే ఈ సినిమాలో నటించిన నటులు అందరూ ప్రేక్షకుల మధ్యన చిత్రాన్ని వీక్షించారు. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని అక్కడ వీక్షించిన ప్రేక్షకులు అందరూ ఆర్ వి వి సత్యనారాయణ మరియు నరేష్ డెక్కలకు అభినందనలు తెలియజేశారు. ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని డెఫినెట్గా పెద్ద సినిమా అవుతుందని చెప్పి వాళ్ళు మనోభావాలు తెలియజేశారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి తొలి రోజే ప్రత్యేక అధికారులు డుమ్మా

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలన పూర్తి చేసిన సందర్భంగా ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి కార్యక్రమానికి పర్యవేక్షకులుగా ఉండాల్సిన ప్రత్యేక అధికారులు కొంతమంది మొదటి రోజే డుమ్మా కొట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో చేసిన పథకాలను సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వెళ్లి వివరించాలని ఈ నెల 20 తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రతి పంచాయతీకి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పర్యవేక్షకులుగా ఒక ప్రత్యేక అధికారిని ఎంపీడీవో నియమించడం జరిగింది. అయితే కొన్ని పంచాయితీలలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి మొదటి రోజే కొంతమంది అధికారులు పాల్గొనక పోవడం చర్చనీయాంశంగా మారింది.

# కొత్త సుజన కోట నుండి కుమ్మరిపుట్టు రేవు వరకు తారు రోడ్డు నిర్మించాలి.

- మత్స్య గెడ్డలో ఫైబర్ బోట్లు అందించాలని పిఓకు వినతి పత్రం.
- సిపిఎం నేత గాసిరం దొర.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 20.** మండలంలో గల సుజనకోట పంచాయితీ కొత్తసుజనకోట గ్రామ జంక్షన్ నుండి కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డ రేవు వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర తారు రోడ్డు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నేత సొలగం గాసిరం దొర డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో శుక్రవారం జరిగిన 'మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ కు ఆయన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గత 40 ఏళ్ల మునుపు నిర్మించిన రహదారి కావడంతో రోడ్ అంతా పూర్తిగా మెటల్ రాళ్లు తేలి అస్తవ్యస్తంగా తయారయిందని, దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో అనేక మార్లు అధికారులకు విన్నవించిన స్పందన లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తారు రోడ్డు మంజూరు చేసి ప్రజల రాకపోకల కష్టాలు తీర్చాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇవే కాకుండా మండలంలోని సుజనకోట పంచాయితీ కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డ లో ఫైబర్ బోట్లు లేక సుమారు 15 గ్రామాల గిరిజనులు గెడ్డ దాటేందుకు నాటు పడవలను ఆశ్రయిస్తూ ప్రమాదభరితంగా గెడ్డ దాటాల్సిన పరిస్థితి నెలకొందని, తక్షణమే పాడేరు ఐటీడీఏ పీవో జిల్లా కలెక్టర్ స్పందించి ఫైబర్ బోట్లు తాడు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ పీవో అభిషేకు సిపిఎం పార్టీ సీనియర్ నేత ఎస్.గాసిరామ్ దొర విన్నవించారు. ఈ విషయంపై ఐటిడిఏ పిఓ స్పందిస్తూ కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డలో బోట్లు, తాడు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పిఓ అభిషేక్ ఆదేశాలు జారీ చేసినట్లు సిపిఎం నేత గాసిరం దొర స్థానిక విలేకరులకు తెలిపారు.

## ఆరోగ్యశ్రీలో ఈకేవైసీ జరగక ఆగిన శస్త్రచికిత్స

దీన స్థితిలో చత్రాపల్లి బాధితుడు పండన్న



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీలో చత్రాపల్లిలో కొండచరియలు విరిగిపడి తీవ్ర గాయాలపాలైన సుబ్బారావు అనే గిరిజనుడికి ఆరోగ్యశ్రీలో ఈకేవైసీ నమోదు కాక జరగాల్సిన శస్త్ర చికిత్స ఆగిపోయింది.గూడెంకొత్తవీధి మండలం చత్రాపల్లిలో గత పదిరోజుల కిందట కొండచరియలు విరిగిపడ్డాయి. అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో కొర్ర పండన్న అనే గిరిజనుడు బురదలో కూరుకుపోయి సుమారు పది గంటలపాటు మృత్యువుతో పోరాడి ప్రాణాలతో బయటపడ్డారు. ఆయనకు మెడకు, కాలికి తీవ్రగాయమైంది. ప్రస్తుతం ఆయన విశాఖ కేజీహెచ్లో చికిత్సపొందుతున్నారు. శుక్రవారం ఆయన కాలుకి శస్త్ర చికిత్స చేయాల్సి ఉన్నా ఆరోగ్యశ్రీలో ఆయన ఈకేవైసీ నమోదు కాకపోవడంతో అడ్డంకిగా మారింది.దీంతో జరగాల్సిన శస్త్ర చికిత్స ఆగిపోయింది. అధికారులు స్పందించి శస్త్ర చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత గిరిజనుడి కుటుంబ సభ్యుడు బాబి కోరారు.ఈ విషయాన్ని పాడేరు ఐటీడీఏ పిఒ దృష్టికి తీసుకువెళ్లామని మండల కోఆప్షన్ సభ్యుడు దావుద్ తెలిపారు.

## 100 రోజుల్లో జరిగిన మంచిని ప్రజలకు తెలియ జేయడమే కార్యక్రమ లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :**
రాష్ట్ర ప్రభుత్వం ఈ 100 రోజుల్లో చేసిన మంచి ని, చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరించడమే ఇది మంచి ప్రభుత్వంలి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొ న్నారు. స్థానిక 27వ వార్డులో ఇది మంచి ప్రభుత్వంలి కార్యక్రమం విశాఖ దక్షిణ శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యులు సి.హెచ్. వంశీకృ ష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెహ్రూ బజారు వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లా డారు. గత 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమా లను ప్రజల్లోకి తీసుకువెళ్లేం దుకు ప్రజావేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పా రు. దీంతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుం బానికి 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షే మ, అభివృద్ధి కార్యక్ర మాలను వివరించనున్న ట్లు తెలిపారు. ప్రధానంగా పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ ద్వారా జిల్లాలో 16వేలకు పైగా ఉద్యో . గాల భర్తీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఈ కార్యక్రమం ద్వారా వివరించడం జరుగుతుం దని అన్నారు. అలాగే ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి 10 రోజుల పాటు అక్కడే ఉండి తీసుకున్న చర్యలు గురించి ప్రజలకు తెలియజే యడం జరుగు తుందని ఆయన వివరించారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్ర మమని, అలాగే జిల్లాలోని 607 గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దని అన్నారు. ప్రజాప్రతి నిధుల సమన్వయం తో ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలను, విజన్ గురించి ప్రజలం దరికీ తెలిసేలా వివరించను న్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కరును, కరపత్రాన్ని విడుదల చేశారు. విశాఖ దక్షిణ శాసనసభ నియోజకవర్గ శాసన సభ్యులు సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ ఈ ప్రభుత్వం ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చూసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా నడుస్తున్న ప్రభుత్వం ఇదని కొనియాడారు. మెగా డిఎస్సీ ద్వారా జిల్లాలో 16,437 పోస్టులను విడుదల చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీనే జీతభత్యాలు చెల్లిస్తున్న ప్రభుత్వం ఇదని అన్నారు. అలాగే ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు చేసి రాష్ట్ర ప్రజల్లో మనోధైర్యాన్ని నింపిన వ్యక్తి మన ముఖ్యమంత్రి అని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రజలకు అనుగుణంగా ఎన్నో మంచి సంక్షేమ కార్యక్ర మాలను చేసుకుంటూ, అద్భుతమైన పరిపాల నకు నాంధి పలికారని, కితాబిచ్చా రు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ మాటను నిలబెట్టుకుం టున్న ప్రభుత్వం, ఈ 100 రోజు ల్లో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువె ళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నా రు.
ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ సెక్రటరీ డి.కీర్తి, సీతంరాజు. సుధాకర్, స్థానిక కార్పొరేటర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## ఏపీ అవయవ దాతల సంఘం అలూరి జిల్లా కార్యదర్శిగా సోమేష్ నియామకం



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్ సెప్టెంబర్ 20:**ఆంధ్రప్రదేశ్ శరీర అవయవ దాతల సంఘం అల్లూరి జిల్లా కార్యదర్శిగా గూడెంకొత్తవీధి మండలం రింతాడ గ్రామానికి చెందిన మడపల సోమేష్ కుమార్ నియమితులయ్యారు. ఇందుకు సంభందించిన నియామక పత్రాన్ని శుక్రవారం అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు, సావిత్రిభాయి పూలే ఎడ్యుకేషనల్ మరియు చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ గూడూరు సీతామాలక్ష్మి అందజేశారు.సామాజిక సేవా రంగాల్లో సేవలు అందిస్తూ రింతాడ ఉప సర్పంచిగా ఉన్న సోమేశ్ కుమార్ జిల్లా కార్యదర్శిగా నియమించడంపై పలువురు అభినందించారు. మరణించినా జీవించండి అనే నినాదంతో అవయవ దానంపై జిల్లాలో అవగాహన కల్పిస్తానని ఆయన తెలిపారు.

# జిల్లాలో ముగిసిన రాష్ట్ర గవర్నర్ పర్యటన

ఘనంగా వీడ్కోలు పలికిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు,అధికారులు



**ఏ.యు పెన్ పవర్, సెప్టెంబర్ 20 :**
రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విశాఖ జిల్లాలో రెండు రోజుల పర్యటన శుక్రవారంతో ముగిసింది. ఏ.యూ.లో ఏర్పాటుచేసిన దివ్య కళా మేళా ప్రారంభోత్సవం కోసం గురువారం రాష్ట్ర గవ ర్నర్ జిల్లాకు విచ్చేసిన సంగతి విదితమే. పర్య టన ముగియడంతో విశాఖ విమానా శ్రయంలో శుక్రవారం సాయంత్రం ఆయనకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హెూం శాఖ మం త్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి, జీ.వి.ఎం.సి కమిష నర్ పి.సంపత్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, పోలీస్, ఎయిర్ పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీలేరు సచివాలయం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



● ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ వి. కుమారస్వామి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 20:**అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరు గ్రామ పంచాయితీ సచివాలయం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కార్యక్రమ ప్రత్యేక అధికారి (తాహసిల్దార్) కుమారస్వామి తెలిపారు.సీలేరు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రజలకు అమలు చేసిన కార్యక్రమాలను సచివాలయం పరిధిలోని పలు గ్రామాలలో ప్రజలకు వివరించడం జరిగిందని ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు వంటివి ప్రజల ముంగిట తీసుకువెళ్లడమే లక్ష్యంగా సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కూటమి నాయకుల సమక్షంలో ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి ముందు ముందు చేపట్టబోయే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయడం జరిగిందని సీలేరు సచివాలయ ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ వి. కుమారస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# లబ్ధిదారులతో మాట్లాడి మంజూరైన ప్రతి ఇల్లునూ కట్టించి తీరాల్సిందే.





### జిల్లా అధికారులను ఆదేశించిన గృహ నిర్మాణ శాఖ ఎం డీ రాజాబాబు

### సమన్వయ కృషితో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తాం జిల్లా కలెక్టర్

**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 20 :** పేదల సొంతిటి కలను నెరవేర్చటంలో భాగస్వా మ్యం అవుతూ.మంజూరైన ప్రతి ఇల్లునూ అధికారులు దగ్గరుండి కట్టించాలని, గుత్తేదా ర్లకు, లబ్ధిదారులకు సంపూర్ణ సహకారం అందిం చాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎం.డీ రాజా బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీ.వీ.ఎం.సీ కమి షనర్ పి. సంపత్ కుమార్, వీ.ఎం.ఆర్డీ.ఏ కమి షనర్ కె. విశ్వనాథన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం మధ్యా హ్నం జీవీఎంసీ మీటింగు హాలులో సమీక్ష నిర్వ హించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాల ప్రగతిని తెలుసుకున్న ఆయన మరిన్ని ఫలి తాలు సాధించాలని నిర్దేశించారు. సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్మాణాల్లో జోరు పెంచాలని విశాఖపట్టణం జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు.ఒక్కసారి లబ్ధిపొందిన వారికి మరొక్క అవకాశం ఉండదు
సమావేశంలో భాగంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 పథకంలో భాగంగా లబ్ధిపొందిన వారికి మరొక్క గృహ సంబంధిత పథకంలో అవకాశం రాదని రాజాబాబు స్పష్టం చేశారు. పీఎం ఆవాస్ యోజన 2.0 నేపథ్యంలో కొంతమంది లబ్ధిదారులు పునరాలోచణలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1.0లో లబ్ధి పొందిన వారికి 2.0లో అవకాశం రాదని, మార్పులు చేర్పులు ఉండబోవని తేల్చిచెప్పా రు. దీనిపై లబ్ధిదారులకు క్షేత్రస్థాయి అధికారులు క్షుణ్ణంగా విడమరిచి చెప్పాలని, ఇప్పుడు మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఒప్పించాలన్నారు. నిధులు పుష్కలంగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునేం దుకు అందరూ చొరవ చూపాలన్నారు. పెండింగ్ బిల్లులేమైనా ఉంటే నివేదించాలని, వారం రోజుల్లో పరిష్కరిస్తానని గృహ నిర్మాణ శాఖ ఎండీ చెప్పారు. మన ఇల్లు.. మన గౌరవం కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి లబ్ధిదా రులను ఉత్సాహంగా భాగస్వామ్యం చేయాలని సూచించారు.సమన్వయ కృషితో మెరుగైన ఫలితాలు సాధిస్తాం జిల్లా కలెక్టర్ జిల్లాలో జరిగిన ఇళ్ల నిర్మాణాల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ ఎండీకి వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ 100 రోజుల ప్రణాళికకు అనుగుణంగా అందరం సమన్వయంతో పని చేస్తామని, ఇళ్ల నిర్మాణాల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని చెప్పారు. లేఅవుట్లలో ఉన్న సాంకేతిక సమస్యలను అధిగమించి ముందుకెళ్లామని, కనీస వసతులను కల్పిస్తూ లబ్ధిదారులకు సంపూర్ణ సహకారం అంది స్తామని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా జిల్లాలోని పరిస్థితిపై సమీక్షించిన కలెక్టర్ అధికారులు, గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. రోజుకు 80 నుంచి 100 ఇళ్లకు సంబంధించి స్టేజ్ అప్డేషన్ జరగాలని నిర్దేశించారు. స్థానికంగా ఉన్న సమస్యల తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జియో ట్యాగింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి.. లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించి ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత సమయం లోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.
ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ డి. అఖిల, విశాఖ, భీమిలి, పెందుర్తి ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, శేషశైలజ, ఇతర విభాగాల అధికారులు, గుత్తేదార్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే





**భీమిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 20. :**భీమిలి, మధురవాడ వాంబే కాలనీలలో ఏర్పా టు చేసిన అన్నా క్యాంటీన్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలనే ఉదాత్తాశయంతో మొదలుపె ట్టిన అన్నా క్యాంటీన్లు విజయవంతంగా నడిపిం చడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నాణ్యత కు అధిక ప్రాధాన్యమిచ్చేలా ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కూ టమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, గాడు అప్పలనా యుడు, చిన్ని కుమారి, గంటా నూకరాజు, గాడు వెంకటప్పడు, కొప్పల రమేష్, వెంకటేష్, నరేంద్ర, చెట్టిపల్లి గోపీ, నొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, వెంకట్రావు, మొల్లి లక్ష్మణ రావు, గరే గుర్నాథ్, అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.